RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి46 పేజీలు 04 గురువారం 31 జులై2025





## సునామీ హెచ్చరికలు

మన సాక్షి గొంతుక డెస్క్ రష్యా సమీప పసిఫిక్ మహాసముద్రగర్భంలో జనించిన ప్రళయ భీకర సునామీ రెప్పపాటులో ఆ సముద్ర తీర దేశాలను చివురుటాకులా వణికించింది. సముద్రగర్భ భూకంపం ధాటికి ఉద్భవించిన రాకాసి అలలు క్రూరంగా తీరపట్టణాలపై విరుచుకుపడ్డాయి. రిక్టర్‌స్కేల్‌పై 8.8 తీవ్రతతో మొదలైన భూ ప్రకంపనలు తీర దేశాల్లోని కోట్లాది మంది ప్రజలను ప్రాణభయంతో పరుగులు పెట్టించాయి.భవనాలు పేకమేడల్లా కూలుతాయన్న భయంతో ఇప్పటికే లక్షలాది మంది తీరప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఆగకుండా ప్రకంపనలు ఉధృతస్థాయిలో రావడంతో భవనాలు కొన్ని నిమిషాలపాటు ఊగిపోయాయి. తీర ప్రాంతాల్లోకి సముద్రపునీరు ఊహించనంతగా కొట్టుకొచ్చింది. రష్యా తూర్పున సుదూరంగా ఉన్న కామ్‌చట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్సక్-కామ్చాట్‌స్కీ నగర సమీపంలో ఈ భూకంపం సంభవించింది.

## ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్

మన సాక్షి గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్‌లో ఇప్పుడు కొత్త రూల్ అమలులోకి వచ్చింది. రాజధాని ఇండోర్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి హెల్మెట్ లేకపోతే పెట్రోల్ ఇచ్చేది లేదనే విధానం అమలులోకి రానుంది.దీంతో ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేందుకు ఇది పనిచేస్తుందని అంటున్నారు అధికారులు. ఈ విధంగా హెల్మెట్ లేని వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరిస్తూ కొత్త రూల్ తీసుకొచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఈ రూల్ అమలులోకి రానుంది.

## బీజేపీ అధ్యక్షుడిగా ఎలా అయ్యారు



మన సాక్షి గొంతుక డెస్క్ ఎరువులు పలు రాష్ట్రాల్లో తయారు అయినప్పటికీ అవి రాష్ట్రాల అవసరాల మేరకు తగిన సరఫరా పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుందని తెలిపారు. ఎరువుల పంపిణీ ఎలా జరుగుతుందో తెలియని రామచంద్రరావు బీజేపీ అధ్యక్షుడిగా ఎలా అయ్యారని ఆయన ప్రశ్నించారు.ఇప్పటి వరకు తెలంగాణకు వచ్చిన యూరియా 4.35 లక్షల మెట్రిక్ టన్నులు అయితే బీజేపీ అధ్యక్షులు 12.02 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

## కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణను వెట్టి చాకిరి విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఏటా కేటాయిస్తున్న 3,500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి వివేక్ పేర్కొన్నారు.






## ఆర్టీసీ బస్సులో నోట్ల కట్టలు!

మన సాక్షి గొంతుక డెస్క్ విజయవాడ-నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న రూ.49.45లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

## డిజిటల్ గవర్నెన్స్ తెలంగాణ టాప్

మనసాక్షిగొంతుకడెస్క్‌కేంద్రగృహనిర్మాణంమరియుపట్టణవ్యవహారాలమంత్రిత్వశాఖలోని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్గనైజేషన్ అడిషనల్ చీఫ్ ప్లానర్ మహ్మద్ మోనీస్ ఖాన్, టీసీపీ సుదీప్ రాయ్, కన్సల్టెంట్ కిషోర్ అవాడ్ మాట్లాడుతూ సంస్కరణలను అమలు చేయడంలో తెలంగాణ ముందంజలో ఉందని ప్రశంసించారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే 'బిల్డ్ నౌ' వంటి నూతన ఆవిష్కరణలను అమలు చేశారని గుర్తుచేశారు






## ఐదు రోజుల్లో బోనస్ డబ్బులు

మన సాక్షి గొంతుక డెస్క్ ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపాలిటీకి నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ డోజర్ స్వీపింగ్ మిషన్ ను బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్స్, గ్లౌస్ అప్రాన్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, ప్రతి రోజు ఎన్నో జీవితాల్లో ఆరోగ్య దీపాలను వెలిగిస్తున్నారన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్త ఉంచాలని, అలాగే ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలన్నారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి:

పట్టణ సమీపంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద గల పార్కులో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటి, నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్, బొల్లారం ప్రశాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల కుటుంబాలకు చేయూత




మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//: రామగుండంకు కార్పొరేషన్.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని బీఆర్ఎస్ నేత, విహెచ్ఐర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి స్పష్టం చేసారు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ఆటో కార్మిక కుటుంబాలకు చేయూతనిచ్చారు. ఇటీవల కుటుంబ పెద్దను కోల్పోయిన, నిరుపేద కుటుంబాలకు చెందిన దాదాపు 19 మందిఆటో కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయంఅందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఎర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆరోపించారు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం మరిచిపోయిందని అయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కనువిప్పు కలిగి ఇచ్చిన హామీలను వెంటనేఅమలు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు. తనపై కొంతమంది కుట్రలు పన్ని పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండంకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీ యాల్లోకి వచ్చానని అయన స్పష్టం చేశారు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేటీఆర్ తనకు మార్గదర్శకుడని, అతడి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అయన తెలిపారు. ఇప్పటి వరకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద అనేక మందికి విద్యా సహాయం అందిస్తున్నట్లు హరీష్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అయిత శివ, రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ తాసిమా భాను, మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బొట్లపోషం, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జావిద్ పాషా, నడిపెల్లి స్వామి, వీహెచ్ఎర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, వంశీకృష్ణ కొండ సురేష్, మారుపాక శ్రీనివాస్, షరీఫ్ చిగురు మల్లేష్, ఎల్కలపల్లి అంజయ్య, లక్కీ రాజేందర్ సదానందం తదితరులు పాల్గొన్నార

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుప్రభుత్వ విద్యా సంస్థల్లో వెంటనే గ్యాస్ స్టవు లు ఏర్పాటు చేసుకోవాలిముస్తాబాద్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్,ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్,



అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,మధ్యాహ్న భోజనం వండే వంట గదులు, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు.ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా అన్ అకాడమీ క్లాసులు ప్రారంభించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బెంచీ లను ఇతర పాఠశాలలకు, నిరుపయోగంగా ఉంచిన కుట్టు మిషన్ లను కలెక్టరేట్ కు తరలించాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో గల ప్లే గ్రౌండ్ కు సిమెంట్ ఫ్లోరింగ్ చేయించాలని, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ రూమ్ లో బెంచీలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. స్కూల్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు చేయించాలని పేర్కొన్నారు.ప్రైమరీ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో గోడలకు వైట్ వాష్ చేయాలని కలెక్టర్ పంచాయతి సెక్రటరీని అదేవిదంగా అంగన్వాడి సెంటర్లో లైటింగ్ సరిగా లేనందున వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయాలని , అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం లో భోజనం కట్టెల పై వుండకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామని కావున వెంటనే గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసుకొని బిల్లులు కలెక్టరేట్ సమర్పించాలని హెడ్ మాస్టర్ కు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# బాగా చదవాలి... కష్టపడి క్రీడల్లో రాణించాలి...ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని// రామగుండం కార్పొరేషన్ ప్రైవేట్ స్కూల్ వద్దు... ప్రభుత్వ పాఠశాల ముద్దు...స్థానిక ఎన్. టి. పి. సి. టి. టి. ఎస్.లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో బుధవారం రోజున పదవ తరగతి విద్యార్థులకు క్యూ ఆర్ కోడ్ పుస్తకాల ప్రారంభ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడినారు.విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని అలాగే క్రీడాలలో కష్టపడి గెలుపొంది ప్రాంతానికి పేరు తీసుకొని రావాలని కోరారు. ఆ తరువాతపాఠశాల విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల పఠనానికి మరింత ఉపయుక్తంగా చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ పర్యవేక్షణలో "స్కాన్ లెర్న్ %-% ఏ యూనిక్యూ లెర్నింగ్ ఎక్స్పీరియన్స్" అనే నినాదంతో ఈ క్యూ ఆర్ కోడ్ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చారని,ప్రతి పాఠ్యాంశానికి అనుగుణంగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే సంబంధిత ఆడియో, వీడియో, శిక్షణా పాఠాలు పొందవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఏసీపీ రమేష్ కుమార్,పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలను కూల్చివేయడం దుర్మార్గం...

ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 30 హైదరాబాద్ రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను తొలగించడం దుర్మార్గంమని, గుడిసెలను కూల్చివేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని పేదలకు న్యాయం చేయాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం గీసుకొండ మండలం మొగిలిచర్ల శివారులోని పోగుల ఆగయ్య నగర్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న కూల్చివేయబడిన గుడిసెలను నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో పేదల గుడిసెలు కూల్చివేయడం సిగ్గుచేటని ప్రభుత్వానికి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం మాదాసి సురేష్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పోగుల ఆగయ్య నగర్ లో పేదలు గుడిసెలు వేసుకొని పక్కా గృహాలను నిర్మించుకున్నారని,గత ప్రభుత్వంలో వారికి ఇంటి నెంబర్లు కూడా కేటాయించారని 58,59 జీవో కింద కూడా పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నారని అయినప్పటికీ గుడిసె వాసుల పక్కన భూకబ్జాదారులైన కొందరు అధికార పార్టీ నాయకుల విలువైన భూములు ఉండడం వలన వారికి మద్దతుగా అధికారులు ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేశారని ఆరోపించారు.ఫలితంగా గుడిసె వాసులు నిత్యవసర వస్తువులు, వస్తు సామాగ్రి,పెద్ద మొత్తంలో నగదును కూడా కోల్పోయారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సత్య శారద ఇతర ఉన్నత అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, భూకబ్జాదారులతోపాటు వారికి అండగా నిలుస్తున్న అధికారులను సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గుడిస వాసులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి(ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్,రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, ప్రజాసంఘాల నాయకులు పోత గోల్కొండ బుచ్చన్న మాదాసి సుదర్శన్,మాజీ సర్పంచి దొంగల రమేష్,గుడిసె వాసులు గాజు కళమ్మ,గనిపాక రేణుక,గనిపాక రజిత,కోమల,సరిత,సరోజన,లక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

# ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్లె



మన// సాక్షి//గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం.అంతర్గాం మండలం ముర్మురు ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులుఎం ఎస్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజశేఖర్ గారుజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక , అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈ ఈ ఎల్లంపల్లి స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "వనం" విడిచి... "జనం"లోకి వానరాలు

## తాటిపల్లి లో వృద్ధురాలపై దాడి చేసిన కోతులు



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )వనల్లో ఉండాల్సిన వానరాలు జనాల్లోకి వస్తున్నాయి. రైతుల పంటలతో పాటు మనుషుల ప్రాణాలతో కూడా చెలగాటం ఆడుకుంటున్నాయి. తాజాగా జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఇంటి ముందు కూర్చొని ఉన్న వృద్ధురాలు పై కోతులు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరచగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన వృద్ధురాలిని వెంటనే ఆమెను మల్యాల ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఆ సమయంలో వృద్ధురాలు కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చేసారికి కోతులు వెళ్లిపోయాయి.అలాగే వానరాలు పొలాలను ధ్వంసం చేస్తున్నాయని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ కోతులు వేల సంఖ్యలో ఉన్నాయని, అడవుల్లో ఆహారం లేకపోవడం లేదా వన సంరక్షణ లోపంతో గ్రామాల్లోకి వస్తున్నాయని ప్రజలు భయంతో జీవనం సాగిస్తున్నారని గ్రామస్తుల ప్రకారం కోతులు ఆహారం కోసం ఊర్లలోకి వస్తున్నాయని, కొన్నిసార్లు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని, ఇళ్ళలో ఉన్న ఆహార పదార్థాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని కోతులతో ఇబ్బందికార పరిస్థితి తలెత్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా కోతులను కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# 31న స్పాట్ అడ్మిషన్స్ కు కౌన్సిలింగ్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 30 హైదరాబాద్ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి ఆదేశానుసారము ములుగు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్నా సీట్లకు నేడు 31న "స్పాట్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నమని ప్రిన్సిపాల్ బి.నర్మధాబాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా పరిధిలో ములుగు బాలికల హాస్టల్ లో ఎంపిసి,బైపిసి కోర్సులు అందుబాటులో ఉన్నాయి, కావునా విద్యార్థులు మార్చి 2025లో పదవ తరగతి ఉత్తర్ణులై ఉండలన్నారు,అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయమం 9 గంటలకు మీరు ఎంపిక చేసుకున్న కళాశాలలకు వెళ్ళి మీ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ఆమె తెలిపారు,మెరిట్ రిజర్వేషన్ ప్రతిపాదికన సీట్లు భర్తీ చేయబడునని ప్రిన్సిపాల్ బి. నర్మదాబాయి తెలియజేశారు.

# కెమికల్ పారామెడికల్ ఫ్యాక్టరీల భద్రతపై అవగాహన సదస్సు..

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 30 హైదరాబాద్ టూరిజం ప్లాజా, బేగంపేట్డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మరియు నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో టూరిజం ప్లాజా, బేగంపేట్లో నిర్వహించిన "కెమికల్ మరియు పారామెడికల్ ఫ్యాక్టరీల భద్రతపై అవగాహన వర్క్షాప్"లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫ్యాక్టరీలలో జరిగే ప్రతి చర్య పర్యవేక్షణలో ఉండాలి. రియాక్టర్లను ఎలా నిర్వహించాలో, ఎలాంటి నిబంధనలు పాటించాలో క్లియర్గా ఉండాలి. నియమ నిబంధనలు లేని రియాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలి," అని స్పష్టం చేశారు.పరిశ్రమలలో పై స్థాయి నుండి వర్కర్ స్థాయివరకు సేఫ్టీ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమఘటనను అందరితోపాటు పరిశీలించాల్సిన సమయం ఇది," అని పేర్కొన్నారు.ఒక పరిశ్రమ అయినా, ఫార్మా కంపెనీ అయినా, సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలి. భద్రత ప్రమాణాలు పాటించకపోతే ఎలాంటి ప్రమాదాలు జరగొచ్చో ప్రజలకు అవగాహన వచ్చేసింది. ఇది ఇక తప్పనిసరి అంశంగామారింది, అని మంత్రి అన్నారు.ప్రతి ఫ్యాక్టరీ చెక్లిస్ట్ మెంటేన్ చేయాలి. ఎక్కడ ఏ లోపాలు ఉన్నాయో ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలి," అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల శాఖ ఉన్నతాధికారులు, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ప్రతినిధులు, భద్రత నిపుణులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# గుడిపేటలో జెండా ఆవిష్కరించిన... కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక/మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ ) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సన్నహక సమావేశంలో భాగంగా బుధవారం మల్యాల మండలంలోని గుడి పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు .ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి గారు, బత్తిని శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, గొట్టే హనుమాన్లు, గడి అనిల్, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కటకం వినయ్, కోరేపు వెంకటేష్, కొట్టపెల్లి బాబు,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, మరాఠీ కమలాకర్ ,సల్మాన్, గొట్టే నరేష్, నరేందర్, మేడిపల్లి ఆంజనేయులు, శ్రీకాంత్, చీపిరిశెట్టి గంగాధర్ మరియు గుడి పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మరియు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా అధికార పార్టీ అన్ని సీట్లు గెలవబోతోంది ఎమ్మెల్యే అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటున్నారని పార్టీకి కట్టుబడి ఉండి అధిక స్థానాలను గెలిపించుకోవాలన్నారు.



## నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న.జెడ్పి మాజీ చైర్ పర్సన్,

మనస్సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 30 విజయభాస్కర్గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో శివాలయంలో నూతనంగా నిర్మించిన శివలింగం, నంది,గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ,ధ్వజస్తంభ మహోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తి శ్రద్ధలతో గ్రామంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించుకుని భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు..అనంతరం సరితమ్మను గ్రామస్థులు సన్మానించారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,జమ్మిచేడు ఆనంద్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు, జనార్ధన్, నబీ సాబ్,జంగిలప్ప, గాజుల బాషా,ఆశప్ప,పరుశ,వెంకటేష్ గౌడ్,గోవింద్, వీరేష్,బసవరాజు తదితరులు ఉన్నారు



## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

మన //సాక్షి //గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని: కార్పొరేషన్ 23 వ డివిజన్ శాంతి నగర్లోని కే.సి. పుల్లయ్య విద్యాలయ పాఠశాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఈ తరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని" ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని, క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందించేలా చేస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నిర్వహకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులకు శ్రద్ధగా విద్యను అందించాలని, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ అనిల్ కుమార్ ఫౌండేషన్ సి ఈ ఓ సంధ్యారాణి ఫౌండేషన్ డైరెక్టర్ ఫణీంద్ర ప్రజా పాఠశాల విద్య ట్రస్ట్ చైర్మన్ చలపతిరావు మేనేజింగ్ డైరెక్టర్ బొజ్జ బిక్షమయ్య కాంగ్రెస్ నాయకుడు బెద్రం రాజిరెడ్డి ప్రధానోపాధ్యాయులు వెంకటేష్.పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు బొంతల రాజేష్ పాతిపల్లి ఎల్లయ్య.. మహంకాళి స్వామి ముస్తఫా పాల్గొన్నారు.

## వాహన తనిఖీలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్



మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 29 విజయ భాస్కర్విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా గద్వాల్ పట్టణం %ూ=% చౌక్ నందు 40 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో చేపట్టిన వాహన తనిఖీలను జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ గారు స్వయంగా పర్యవేక్షించారు.అందులో భాగంగా పోలీస్ అధికారులు చేపట్టిన వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, ట్రాఫిక్ ఉల్లంగాన నమోదు కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విసిబుల్, రెగ్యులర్ చెకింగ్ లో భాగంగా ఈ రోజు %ూ డూ% మరియు సాయుధ దళ బలగాల తో తనిఖీలు చేపట్టడం జరిగిందని, తనిఖీలలో భాగంగా వాహనాల ప్రాపర్ డాకుమెంట్స్ ను పరిశీలించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేపట్టడం తో పాటు ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ చలాన్స్ విధించి సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చెయ్యడం జరుగుతుందని, గద్వాల్ పట్టణం ఇంటర్ స్టేట్ బార్డర్ గా ఉన్నందున ప్రధాన కూడలి అయినా %ూ=% చౌక్ లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఇప్పటి వరకు 55 వాహనాలను తనిఖీలు నిర్వహించి 4 %ణణ% కేసులు నమోదు చేసి, నెంబర్ ప్లేట్, సరైన ధ్రువపత్రాలు లేని 23 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ గారు తెలిపారు. అర్ధ రాత్రి వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖిలలో డి. ఎస్పీ శ్రీ వై మొగిలయ్య సి ఐ టంగుటూరి శ్రీను, పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ తో పాటు ట్రాఫిక్, ఎస్సై బాలచంద్రుడు దరూర్ మల్డకల్ ఎస్సైలు, 35 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

**ఫిల్టర్ బెడ్ పరిశీలించిన సివిల్ డిపార్ట్మెంట్ అధికారి రాకేష్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 30. మందమర్రి ఏరియా లో ఉన్న తాగునీటి ఫిల్టర్ బెడ్ లను సివిల్ డిపార్ట్మెంట్ అధికారి రాకేష్, గుర్తింపు సంఘం యూనియన్ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తాగునీటి కోసం సింగరేణి సుమారు 9 కోట్లతో మూడు బోర్వెల్ లను ఏర్పాటు చేసామని కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు తెలిపారు.



# స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి...

ఖిల్లా ఘన్పూర్ మండల్ జులై 30 రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజస్థాన్ తమిళనాడు చత్తీస్గడ్ రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వీపనగండ్ల మండల్ ఎంపీడీవో శ్రీనివాసరావు గారిని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసింది ఈ వినతి పత్రంలో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేసింది స్థానిక పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ యువ వికాసం ఇంది రమ్మ ఇండ్లు వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోటా ప్రకారం అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగుల నియమించే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ సభ్యులు సుందరమ్మ జిల్లా కార్యదర్శి సుశీల శ్రీరంగాపూర్ అధ్యక్షురాలు గోవిందమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ సీజ్ చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, జూలై 30. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సూపరిండెంట్ కి డిఐఈఓ కి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ....మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిన ప్రైవేట్ హాస్టల్స్ పెట్టి విద్యార్థుల నుండి 3000 నుండి 10,000 వరకు హాస్టల్స్ ఫీజులు తీసుకుంటూ ప్రవేట్ హాస్టల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఇలాంటి అనుమతి లేని హాస్టళ్లు పెట్టడం వల్ల విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తక్షణమే అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ పై సంబంధిత మున్సిపల్ అధికారులు డి ఐ ఈ ఓ, కలెక్టర్ స్పందించి అనుమతి లేని ప్రైవేట్ హాస్టలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనుమతి లేని హాస్టల్ ని నడుపుతున్న హాస్టల్లో కొత్తపల్లి సహస్ర ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి యజమాన్య నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో కిటికీ కి ఎటువంటి గ్రిల్స్ లేకపోవడంతో విద్యార్థిని కింద పడి చనిపోవడం జరిగిందన్నారు.విద్యార్థి చావుకి యజమాన్యం బాధ్యత వహించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థి కుటుంబంతో వామపక్ష విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి ఆ హాస్టల్ ని సీజ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసాయి. లేని యెడల దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏదునూరి అభినవ్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

మన సాక్షి గొంతుక ప్రతినిధి: భీమారం, జులై 30. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం భీమారం మండలంలో భారతీయ జనతా పార్టీ భీమారం మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యషాల బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రబారి కాసెట్టి నాగేశ్వర్ రావ్ మాట్లాడుతూ....రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరచిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాడి తిరుపతి,భీమారం మండల ఎన్నికల కన్వనర్ మాడెం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజేష్ యాదవ్,ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్, కొమ్ము దుషాంత్, దుర్గం కత్తెరసాల, కార్యదర్శి తాటి సమ్మగౌడ్, దుర్గం జేనార్ధన్,అవిడపు సురేష్,మంతెన సుధాకర్,మేడి విజయ, కామెర జనార్ధన్, కొమ్ము కుమార్ యాదవ్,వేల్పుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల భవనం పై నుండి పడి విద్యార్థిని మృతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, జూలై 30. మంచిర్యాల జిల్లాలోని మిమ్స్ జూనియర్ కాలేజీలోని హాస్టల్ భవనంపై నుంచి కిందపడి ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న సహస్ర మృతి చెందింది. మూడవ అంతస్తులో ఉన్న హాస్టల్లో రాత్రి భోజనానికి వెళుతుండగా ఈ ఘటన జరిగినట్టు తోటి విద్యార్థినులు తెలిపారు. కాగా పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇంటి నుండి కళాశాల హాస్టల్ కి వచ్చిన రోజే ఈ సంఘటన జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.





# గరుడ స్వామికి ఇత్తడి కవచాలు బహూకరణ

స్టేషన్ ఘన్పూర్/ చిల్పూరు, జూలై 30, (మనసాక్షి గొంతుక) :చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని అమ్మవారు, గరుడస్వామికి హైదరాబాదు చెందిన వాస్తవ్యులు పోతకనూరి సతీష్ కుమార్ పుష్పలత, అక్షయ తన్వి, వేంకట అధ్విక్ లు బుదవారం అరవై వేల విలువైన ఇత్తడి కవచాలని ఆలయ ఈవోకి అప్పగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొలిచిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి అని అన్నారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, ప్రధాన అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు కృష్ణమాచార్యులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ను కలిసిన

**తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి నాయకులు...**



ఖిల్లా గన్ పూర్ మండల్ జులై 30 మనసాక్షి గొంతుక చట్టపర కమిటీలు స్వతంత్ర కమిషన్ రాష్ట్ర సలహా సంఘం జిల్లా కమిటీలు నియామకం లెప్రాసి వికలాంగులకు ప్రత్యేక వైద్యం తీవ్ర వైకల్యం వ్యక్తులకు సహాయకుడి అలవెన్స్ వీల్చైర్ యూజర్ వికలాంగులకు ప్రత్యేక ప్రైవేట్ ఆఫీసుల్లో ర్యాంపులు ఏర్పాటు చేయాలి పదితర విషయాలపై చర్చించడం జరిగింది చైర్మన్ గారిని కలిసిన వారిలో వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాస్ తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ అధ్యక్షులు రమేష్ కండర వ్యాధిగ్రస్తుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఉన్నారు జాతీయ మానవ హక్కుల కమిషన్ సమావేశానికి హాజరైన జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా వివిధ సంఘాల సభ్యులతో మర్రిచెన్నారెడ్డి ఓనర్ల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల కు సంబంధించిన అనేక విషయాలు జాతీయం మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ రామసుబ్రహ్మణ్యన్ చైర్మన్ సమీం అక్తర్ తీసుకెళ్లారు పార్లమెంట్ ఆమోదించిన ఆర్పి డబ్ల్యూ ఓ చట్టం 2016 ప్రకారం 40 శాతం వైకల్యం ఉంటే అన్ని సంక్షేమ పథకాలు అర్హులని కానీ కేంద్ర పథకాల్లో పింఛన్ మరియు బ్యాటరీ సైకిల్స్ కు 80% వైకల్యం ఉంటే ఇవ్వడం అన్యాయం అని చట్టాన్ని ఉల్లంఘించడమే అని కేంద్రానికి నోటీసులు జారీ చేయాలని కోరారు వికలాంగుల రాజకీయ ఆర్థిక వైద్య అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్థలాల్లో రాంప్ లు ఏర్పాటు చేయాలి సామాజిక హక్కులు సమగ్రంగా అమలు కాకపోవడం మానవ హక్కుల కింద చూడాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం




**ప్రజల వద్దకే సంక్షేమాన్ని తీసుకెళుతున్నాం మల్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జూలై 30:మన సాక్షి గొంతుకఅర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేసి, ప్రభుత్వ సంక్షేమాన్ని నేరుగా ప్రజల వద్దకే చేర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే నెరవేర్చామని తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీ, అదిబట్ల మున్సిపాలిటీల పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, గత ప్రభుత్వం పదేళ్లు పాలించి రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వక ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, ఎంఆర్వో సునీత, మున్సిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ, ఆయా గ్రామాల కార్యదర్శులు, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత వ్యాపారంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం





షాద్ నగర్. జులై 30(మన సాక్షి గొంతుక)నందిగామ మండలోని, మొదల్లగూడ గ్రామంలోఆర్థికంగా ఎదగాలంటే ఉద్యోగానికే పరిమితం కాకుండా సొంత వ్యాపారాల వైపు మొగ్గ చూపాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు. వ్యక్తి తానే స్వయం శక్తిగా మారాలంటే వ్యాపార మార్గమే సరైన దారిగా ఆయన పేర్కొన్నారు.నందిగామ మండలంలోని మొదల్లగూడ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సునీత కృష్ణయ్య గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'జై భవాని మాత రెస్టారెంట్' ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభోత్సవ ఫీతా కట్ చేసి ప్రసంగించారు. "స్వయం ఉపాధి ఏర్పరచుకున్నవారే సమాజంలో నిలబడతారు. ఆదాయ మార్గాలను తమచేతుల్లోకి తీసుకోవాలి. అలాంటి మోటివేషన్ అందించేందుకు ఈ రెస్టారెంట్ ఓ ఆదర్శంగా నిలుస్తుంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్న మాధవి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు జెట్టా కుమార్, బండి రాజు, అజాజ్, దామోదర్ రెడ్డి, షఫీ, అబ్బాస్, శ్రీను, బండి మల్లేష్, కుమారి కృష్ణయ్య, మొయినోదిన్, రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య, ఆంజనేయులు గౌడ్, ప్రభు, శివా చారి, విక్రమ్ రెడ్డి, గుట్ట రాజు శ్రీనివాస్ రెడ్డి, చెరుకు శివా, సుధీర్, మురళి గౌడ్, అన్వారీ రాజు, శేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మధు, పిఎన్ గౌడ్, రాజు, మనోహర్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ ప్రాంతాల్లో కొత్త వ్యాపారాలు ఏర్పాటు కావడం అభినందనీయం. యువత ఈ మార్గాన్ని అనుసరించాలని సభలో పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.



## సంతాపూర్ పాఠశాలలో సీసీ కెమెరాలు

### భద్రతకు ప్రాధాన్యం ఇచ్చిన యువ నాయకుడు

షాద్‌నగర్, జూలై 30 (మన సాక్షి గొంతుక):కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భద్రతా చర్యలు బలోపేతం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ స్వయంగా ముందుకొచ్చి తన ఖర్చుతో పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు అధికారి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అరుణ్, సుష్మ, శ్వేత, అంగన్వాడీ టీచర్ శివలీల, గ్రామస్తులు రమేష్, బాలరాజు, మొకిత్ తదితరులు హాజరయ్యారు పాఠశాలలో భద్రతా పర్యవేక్షణ పెరగడం తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించిందని ఉపాధ్యాయ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. యువత ఇలా సామాజిక బాధ్యత తీసుకోవడం అభినందనీయమని గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు.



## అక్రమ రవాణాను నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యత

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 30, (మనసాక్షి గొంతుక) : మానవ అక్రమ రవాణాను నియంత్రించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి స్వప్న రాణి అన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కోసం జులై 01 నుండి 30 వరకు జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, జిల్లా కార్మిక విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్ ఎన్జీవోస్ ల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్వప్న రాణి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఈ మానవ అక్రమ రవాణా అనేది ప్రధానంగా రైలు మార్గాలలో మాత్రమే జరుగుతున్నందున జనగామ రైల్వే స్టేషన్ మాస్టర్ ని ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈకార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది నాగరాజు, స్టేషన్ మాస్టర్ ఎస్ కుమార్, చిల్పూర్ ఏఎస్ఐ జయకుమార్, స్కోప్ ఎన్జీవోఎస్ సిబ్బంది, అజిత్ కుమార్, ముక్కెర అశోక్ యాదవ్, పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది, రాజ్ కుమార్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత కంది రాజనర్సక్క



మన సాక్షి గొంతుక ప్రతినిధి:క్యాతన్ పల్లి, జులై 30.ప్రజల కోసం ఎల్లప్పుడూ ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన కామ్రేడ్ కంది రాజనర్సక్క గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ మంత్రి,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకెఎస్) గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ మృతురాలు కామ్రేడ్ కంది రాజనర్సక్క కుటుంబ సభ్యులను బుదవారం పరామర్శించారు.మృతురాలీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీరి కుటుంబంతో ఎనలేని బంధం ఉందన్నారు.రాజానర్సక్కభర్త కంది రాజారత్నం సుమారు ముప్పై సంవత్సరాల క్రితం సింగరేణి కార్మికుల కోసం కార్మికుల ఉద్యమ నిర్మాణంలో ఐ ఎఫ్ టి యు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘంలో కీర్తిశేషులు కామ్రేడ్ కంది రాజారత్నం ప్రముకుడన్నారు.అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి పోలీస్ అక్రమ కేసులతోపాటు అక్రమ నిర్బంధనాలను ఎదుర్కొని 1994 పోలీస్ ఎన్కౌంటర్ లో మృతిచెందడం జరిగిందన్నారు.అనంతరం అదే పంథాలో కామ్రేడ్ రాజనర్సక్క భర్త ఆశయాన్ని ఉద్యమంలో కొనసాగించిందని, సింగరేణి కార్మిక ఉద్యమాలతో పాటు,తెలంగాణ రైతాంగ ఉద్యమాలలో వీర వనితగా పేరు గాన్చిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కెంగర్ల మల్లయ్య ,కనకం శ్యాం,బోనగిరి నర్సింగ్, బంగారు పాండు, మోహన్,బడికేల సంపత్,బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్స్, నాయకులు పాల్గొన్నారు.




## 10 లక్షలు ఇవ్వాలని బెదిరించిన వ్యక్తి అరెస్ట్

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా కళ్యాణ్ నగర్ వ్యాపారుల 10 రోజుల కింద పది లక్షల కావాలని ఫోన్ కాల్ తో బెదిరించిన వ్యక్తిని గోదావరిఖని చెందిన చంద్రశేఖర్ నగర్ చెందిన యాదవేని తిరుపతి అనే వ్యక్తి కళ్యాణ్ నగర్ వ్యాపారుల దగ్గర హమాలి చేస్తున్నాడు వ్యాపారుల లావాదేవీలు గమనించి తిరుపతి వ్యాపారులను బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించుకోవాలని ఆలోచన చేసి వ్యక్తి గతంలో గోదావరిఖని చౌరస్తాలో రౌడీ షీటర్ సుమన్ను హత్య చేశానని మీకు అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసి ఇద్దరు వ్యాపారులకు ఫోన్ కాల్ డిమాండ్ చేసిన వ్యక్తిపై ఈనెల 22 న ఒక వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేసినారు ఆ రోజు నుండి పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ చేసిన వ్యక్తిని గుర్తించిన మంచిర్యాల జిల్లా ఇందారం సమీపంలోని కనుకూర్ గ్రామానికి చెందిన యాదవేని తిరుపతిని అరెస్టు చేసిన ఈ నిందితున్ని పట్టుకోవడంలో కృషిచేసిన ఎస్సై రమేష్ అభినందించారు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



## అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వినతి పత్రం

మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 30 విజయ్ భాస్కర్గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం. 19000 ఇవ్వాలని డియుండ్ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలిఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12741 గ్రామ పంచాయతీలలో63 వేల మందికి గ్రామ పంచాయితి కార్మికులువిధులు నిర్వహిస్తున్నారు అని అన్నారు. అత్యంత మురికి పని ఆపరిశుభ్రంత కుడిన పనిని తమ సొంత పనిగా భావించి చేస్తున్నారు అని తెలిపారు. గ్రామ పంచాయితీ వర్కర్ స్ వల్ల ఈనాడు గ్రామాలన్ని పరిశుభ్రమయ్యాయిదీంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తున్నాయని వారు తెలిపారు. అలాంటివి బ్రోకర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.మల్టీ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసికార్మికులకు కావలసిన బూట్లు, గ్లౌజులు, రైన్ కోట్లు, మొదలగు వర్కర్లకు కావలసిన పనిముట్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జనాభా ప్రతిపాధన ఇప్పుడున్న జనాభా లేక్కల ప్రకారం కార్మికులను పెంచాల్సిన ఆవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి అతి తక్కువ వేతనాలు తీసుకుంటాం ప్రభుత్వం మల్టీపర్పస్ విధాన్నాని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, నిర్దేశించిన వేతనాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వమే పి.ఆర్ సి 30% నివేదిక ప్రకారం కనీస వేతనం రు. 19000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల జిల్లా అధ్యక్షులు జూలకల్లు మధు, గంజిపేట కోళ్ల ఆంజనేయులు, నాగరాజు ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన.. గుమ్మడవెల్లి మాజీ ఉపసర్పంచ్

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఉన్నటువంటి రిజర్వు ఫారెస్ట్ ను సందర్శించిన అడవి శాఖ మంత్రి కొండా సురేఖ, తో పాటు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి స్టీల్ బాల్స్ తో మొక్కలు అధిక శాతం పెరగడానికి టీవీ9 మరియు పల్లవి గ్రూప్ స్కూల్స్ ప్రజలు భాగస్వామ్యంతో గుమ్మడవెల్లి గ్రామ ఫారెస్ట్ లో మొక్కలను పెంచడం కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎక్కువ మోతాదు లో మొక్కలను నాటడం జరిగింది మొక్కలు నాటే ప్రాంతాలు అనుకూలంగా లేని ప్రాంతాలలో డ్రోన్ మరియు ఎలిఫర్త్ సీడ్స్ వేద్దగాలి మొక్కలు పెరిగేలాగా కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా చేస్తామని మంత్రి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆఫీసర్లు కందుకూర్ మండల్ సీనియర్ నాయకులు ఏనుగు జంగారెడ్డి కృష్ణా నాయక్ బొక్క జంగారెడ్డి, అందుకుల సత్యనారాయణ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మాజీ పాండురంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్, ఎగిడి కృష్ణ రాకేష్ గౌడ్ సురేందర్ మండలాల్లోని వివిధ గ్రామాల నాయకులు పల్లవి గ్రూప్స్ విద్యార్థులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని మర్యాద పూర్వకంగా సన్మానించిన

మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 30 విజయ భాస్కర్జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఆయనను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మిచేడు ఆనంద్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, బాలకృష్ణ నాయుడు, కృష్ణారెడ్డి, బల్గేర బజారన్న, పటేల్ శ్రీనివాసులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి గ్రామస్థులు తదితరులు ఉన్నారు

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 30 మనసాక్షి గుంతక ( గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం గోవిందు పల్లి గ్రామానికి చెందిన బోనగిరి సూర్య 17 సంవత్సరాలు కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ కాలేజీలో పై చదువుల గురించి చేరగా అతనికి అక్కడ చదువు కోవడం ఇష్టం లేక తిరిగి ఇంటికి వచ్చేసాడు. దాంతో అతని తల్లిదండ్రులు మందలించేసరికి అతడు మనస్థాప%శీ%తో ఇంటిలో పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం ప్రతిమ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం చనిపోయినాడుని అతని తండ్రి అయిన బోనగిరి రాజయ్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా గ్రీన్ ప్లాంటేషన్ డే కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం గ్రీన్ ప్లాంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,ప్రకృతి మనకు ఎన్నో విలువైన వస్తువులను ఇస్తుందని మనం కూడా ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కడారి స్వామి, బండారు ఉపేందర్,నవీన్,నరేష్, పిల్లి పరిమళ,చంద్రకళ,రమాదేవి జిన్ని,సుబ్బి,జ్యోత్స్న,అఖిల, హసీనా,సోనాలి,జ్యోతి మరియు రొండి వెంకన్న,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆరవ తారీఖున తొర్రూరులో
# ఘనంగా బోనాల పండుగ వేడుకలు...

మన సాక్షి గొంతుక /తొర్రూరు జూలై 30. తొర్రూరు మున్సిపాలిటీలో ఆగస్టు ఆరో తారీఖున జరుపుకునే బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రధాన అర్చకుడు ఓలేటి యాదగిరాచార్యులుతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆగస్టు 6న జరుపుకునేందుకు పట్టణ ప్రముఖులతో కలిసి నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ నిదర్శమని అన్నారు. శ్రావణమాసంలో అత్యంత భక్తి శ్రద్దలతో బోనాల పండుగ జరుపుకుంటారని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు పొందాలని,ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానికులు సహకరించాలని కోరారు,ముత్యాలమ్మ ఆలయాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,ధరావత్ రాజేష్ నాయక్,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, ధరావత్ సోమన్న, నర్సూటి గజానంద్, పంజాల ఉపేందర్, దొంగరి శంకర్,మనోహర్, హేమంత్ నాయక్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ డ్రైవర్ సర్వీ సెస్ సెంటర్ ను ప్రారంభించిన.. పారిజాత నరసింహారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 19వ డివిజన్ సాయి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గోవర్ధన్ డ్రైవర్ సర్వీసెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డి, కుల్ల జంపయ్య, గిరి ముదిరాజ్, అంజి యాదవ్ తదితరులు.



## శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలో
# పాల్గొన్న కేఎల్ఆర్ భాస్కర్ రెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణి స్థలాల్లో ఉన్న ఇండ్లకు ఇండ్ల పట్టాలి ఇవ్వాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి: నస్పూర్, జూలై 30. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నస్పూర్ మండల సమితి ఆధ్వర్యంలోసింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకొని ఉన్న స్థలాలను రెవెన్యూ కు అప్పగించి జీవో నెంబర్ 76 ప్రకారం శ్రీరాంపూర్ లోని హిమ్మత్ నగర్, భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, కృష్ణ కాలనీ గుడిసెల వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని నస్పూర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేసి ఎమ్మార్వో సంతోష్ కి మెమొరాండం అందజేశారు. అనంతరం మండల కార్యదర్శి జోగుల మల్లయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నస్పూర్ మండల పరిధిలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 తో ఇండ్ల పట్టాలు అందజేసిందని, ఇంకా కొందరికి ఇండ్ల పట్టాలి ఇవ్వలేదని వెంటనే అందజేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి స్థలాలను రెవెన్యూకు అప్పగించి పట్టాలు ఇవ్వని వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పూజారి రామన్న,కొట్టే కిషన్ రావు,కొత్తపల్లిమహేష్,ఎలవేన సారంగపాణి,మండల నాయకులు తంగలపల్లి సురేష్,మొగురం రాకేష్,కోడి వెంకటేశం,రంగు రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి గుండెల్లో సంతోషం...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తమ జీవితంలో ఇల్లు కట్టలేకపోయినామనె బాధ ఉండేదని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కలను నిజం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది కాలాలపాటు చల్లగా ఉండాలని బచ్చన్నపేట మండలం కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళలు అల్వాల అరుణ శివయ్య, అల్వాల కళ్యాణి మహేందర్, ఆల్వాల సంధ్యా దేవేందర్లకు సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇల్లుకు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూపిస్తూ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి . జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తరపున పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఈవో అనిల్ రాజు , అశోక్, దేవరకొండ రమేష్,అల్వాల గాలయ్య, అల్వాల బిక్షపతి, అల్వాల నర్సింగరావు, ఉపలయ్య, పైసా బిక్షపతి, రాములు, అల్వాల రాజు, బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ఆధ్వరంలో లబ్ధిదారుడు ఇంటికి ముగ్గు పోయగా కొబ్బరికాయలు కొట్టి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో భాగంగా పేద ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయింది ప్రతి గ్రామంలో పేద ప్రజలు ఏ మతమైన, ఏ పార్టీ అయినా అర్హులైనా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసిన ఘన చరిత్ర ప్రజా ప్రభుత్వంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్తం పోచయ్య, గంగర బోయిన ఐలయ్య ,జనార్దన్, నాగభూషణం, ఎద్దు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టుం3న ఛలోహైదరాబాద్...

ఆర్యవైశ్య రాజకీయ రణబేరీ మహాసభ...

జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో...

మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు...



మన సాక్షి గొంతుక/తొర్రూరు జూలై 30. తొర్రూర్ డివిజన్ వాస్తవ్యులు సీనియర్ ఆర్యవైశ్య సంఘ నాయకులు మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో మద్దిరాల మండల క్రాస్ రోడ్డు రైస్ మిల్లు దగ్గర ఏర్పాటు చేసిన రాజకీయ రణభేరి సన్నాహక సమావేశాన్నీ ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా,కార్యదర్శి నూనె నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య,బ్రహ్మదేవర బిక్షం బ్రహ్మదేవర శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శులు మహంకాళి.సోమయ్య,మహంకాళి సూర్యనారాయణ,తోట సురేష్ పోలిశెట్టి లింగమూర్తి లు పాల్గొన్న కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తన సందేశం లో రనబేరి కార్యక్రమం వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యం లో మూడవ తారీఖున హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్ లో జరుగు కార్యక్రమానికి మద్దిరాల మండలం ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు శ్రీరామ్ కుమార్ ,కోశాధికారి.వంగపల్లి వెంకన్న,వంగపల్లి ఉప్పలయ్య,నోముల పాపారావు నోముల మహేష్ ,మహంకాళి రమేష్ పోలిశెట్టి శంకర్ తల్లాడ శ్రీనివాస్,దారం మోహన్,మహంకాళి.వీరేశం,మహంకాళి అజయ్ కుమార్, చల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడి అండతో ముందుకు....
# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ జన్మదినోత్సవం సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ కొమ్మూరి ప్రతాప రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నీ హైదరాబాదు లోని వారి నివాసం లో కలిసి ఆశీర్వాదం







తీసుకున్నారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువకులు,కార్యకర్తలు, మహిళ నాయకురాల ఆధ్వర్యంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రధాన అనుచరుడు ,కాంగ్రెస్ పార్టీ జననేత, సామాజికవేత్త, మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి టపాసులు పేల్చి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి, వారి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదర్శంగా తీసుకొని మండలంలో ప్రతి గ్రామంలో కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన పథకాలు పేద ప్రజలకు నేరుగా అందే విధంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కృషి చేస్తానని తెలియజేశారు. తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మీ అభిమానంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి దీవెనలతో ముందుకు వెళ్తానని తెలియజేశా రు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య , గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి,గాలి కృష్ణ, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్,పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్,చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్ , వంచ వెంకటరెడ్డి,బడుకోలు శ్రీనివాస్ రెడ్డి,అరవింద్ రెడ్డి, ఎండి గౌస్, అంబాల ఆగయ్యగౌడ్, కళ్లెం రమేష్, పస్తం పోశయ్య,సిరిపాటిరామదాస్,బచ్చన్నపేటటౌన్అధ్యక్షుడుమహాత్మాచారి,తమ్మడపల్లిఅధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, చిన్నరామచర్ల గ్రామశాఖఅధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, నక్కవని గూడెం ఐలయ్య, కొన్నే సిద్ధిరాములు, లింగంపల్లి సత్తయ్య, మన్సాన్పల్లి సత్తయ్య, పడమటి కేశవాపూర్ సంతోష్ రెడ్డి,బసిరెడ్డిపల్లికనకయ్య, కేసిరెడ్డిపల్లి రమేష్ ,లక్ష్మాపూర్ చిలుక ప్రవీణ్, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు ఆమ్రాజ్ భాగ్యలక్ష్మి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వరి నారు ఎండిపోతుంది

# న్యాయం చేయండి...




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం వ్యవసాయ భావి వద్ద పట్టాభూమి నుండి పానాది ఇవ్వాలని కక్షతో నలుగురు వ్యక్తులు ఇంటిలోకి వెళ్లి దాడి చేసినారనే ఆరోపణల విషయం వాస్తవం కాదని ప్రశ్నించినామే తప్ప దాడి చేయలేదని, క్షేత్రస్థాయిలో పోలీసులు విచారణ చేసి న్యాయం చేయాలని బాధితులు రాసూరి ఐలయ్య వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నరు. బుధవారం మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన రాసూరి ఐలయ్య , యాదమ్మ , లావణ్య కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం.. ఇటకాలపల్లి గ్రామానికి చెందిన రైతు ఆత్కూరి లింగయ్య ఇంటికి వెళ్లి దాడి చేశామని ఫిర్యాదు చేసిన విషయములో తాము ఫిర్యాదు చేశామని, అతను చేసిన ఫిర్యాదు లో అంతా అవాస్తవమని, గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇట్టి పానాది విషయములో విచారణ జరిపారని,మళ్లీ క్షేత్రస్థాయిలో విచారణ జరుగుతే ఎవరిది న్యాయం అనేది తేలుతుందని, తాము తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. మేము నారు పోసి నాటు వేసే విషయంలో పానాది లేదని అడ్డుకోవడం బాధాకరమన్నారు. అతనికి మాకు మరొక వ్యక్తికి భూమి అమ్మిన వ్యక్తి ఒక్కరేనని ఇట్టి భూమి నుండి 6 గుంటల పానాది భూమి వదిలేసారని. లింగయ్య తనకున్న 34 గుంటల పట్టాభూమి నుండి 6 గుంటల భూమి పానాదికీ భూమి ఇవ్వాల్సి ఉండగా తమకు అన్యాయం చేస్తున్నారని, ఇట్టి పానాది విషయంలో తమ దగ్గర సంబంధిత రెవిన్యూ పరంగా పూర్తి ఆధారాల పత్రాలు ఉన్నాయని క్షేత్రస్థాయిలో విచారణ చేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు రాచూరి ఐలయ్య , యాదమ్మ రజిత , బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 30.మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని కోటేశ్వర రావు పల్లి సబ్ సెంటర్ కి చెందిన పులిమడుగు ఫ్లై ఓవర్ సమీపంలో మందమర్రి మండల వైద్య అధికారి రాపాక రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో డా. విష్ణుతేజ , ప్రీతి,స్వర్ణలత , సూపర్వైజర్లు విజయ,కళావతి. టిబి సూపర్వైజర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్. ఏఎన్ఎంలు కవిత,మంజుల, నిర్మల,ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత,అలేఖ్య,రేష్మ ఎన్జీవో జిఎన్ఎమ్ కీరవాణి,ఆర్బిఎస్కే సిబ్బంది డా. పద్మ శ్రీ ,అజయ్ .. ఆశాలు.. తదితరులు పాల్గొన్నారు.

## తహసీన్ పదవి విరమణ సందర్భంగా సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు రాష్ట్ర ప్రోత్సాహక అవార్డు గ్రహీత వడ్లకొండ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ తహసీన్ పదవి విరమణ కార్యక్రమం జనగామ పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనగామ హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా తహిసీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మొక్కలు నాటంటి..పర్యావరణం కాపాడండి

# మంత్రి కొండాసురేఖ

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో...ఆరోగ్యమైన వాతావరణంతోనే మనిషి మనుగడ: కేఎల్ఆర్అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ విసిరిన కాంగ్రెస్ నేతలు పర్యావరణ సమతుల్యాత, వానలు, మనిషి మనుగడ కోసం ప్రతీ ఒక్కరూ చెట్లు నాటాలి- వాటిని పరిరక్షించాలని అటవీశాఖమంత్రి కొండా సురేఖ అన్నారు.ఇవాళ మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీకి అనుకుని ఉన్న గుమ్మడవెల్లి అటవీభూముల్లో సీడ్ బాల్స్ ను విసిరారు.కొండలు, గుట్టలు, దట్టమైన అడవుల్లో మొక్కలు నాటే పరిస్థితి లేనప్పుడు సీడ్ బాల్స్ నాటితే సీజన్ బట్టి చెట్లు పెరుగుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... టీవీ9 చెప్పటిన వనమహోత్సవ ఉద్యమం నిరంతరం కొనసాగాలని కోరారు.కాలుష్యం పెరగకుండా...ఆరోగ్యమైన వాతావరణం ఉండాలంటే చెట్లను ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత నాటాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.తన నియోజకవర్గం మహేశ్వరంలో వనమహోత్సవం నిర్వహించటం సంతోషమన్నారు లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో కందుకూర్, మహేశ్వరం మండల నాయకులు సహ నియోజకవర్గ వ్యప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, మార్కెట్, దేవాలయ, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరణ



జులై 30 మనసాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ఓ గా ఎస్ లింగయ్య బాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించవద్దని అన్నారు . ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు .

## ఆగష్టు 3 న అంతర్గాం మండలం లో సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం.పాలకుర్తి మండలం ఈ రోజున మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారులి గత 10 సంవత్సరాల క్రితం రైతులు, ప్రజలతో కలసి పాదయాత్ర నిర్వహించి సాధించుకున్న మురుమూర్ ఎత్తిపోతల పథకం,బండలవాగు కుక్కల గూడుర్ పథకాల ప్రారంభోత్సవము మరియు ఇతర అభివృద్ధి పనుల శంఖుస్థాపన మహిళ స్వశక్తి గ్రూపులకు పథకాల పంపిణీ కార్యక్రమాలకు విచ్చేస్తున్న మంత్రుల సభను పార్టీ శ్రేణులు ప్రజలను విస్తృతముగా సమీకరించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పార్టీ పాలకుర్తి పార్టీ అధ్యక్షులు ముక్కిరి శీను సూర సమ్మయ్య రమేష్ బయ్యపు మనో రెడ్డి పాతిపల్లె ఎల్లయ్య . మహంకాళి స్వామి.తదితరులు నాయకులుపాల్గొన్నారు.



## కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తాం

మన సాక్షి గొంతుక ప్రతినిధి : శ్రీరాంపూర్, జులై 30. మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ లో గల ఆర్కే న్యూటెక్ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్లో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తామని స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంతో చర్చించి ఒప్పిస్తే ఐ ఎన్ టి యు సి నాయకులు మాత్రం అన్ని తామే పరిష్కరిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

## పెంబర్తి కురుమ సంఘం అధ్యక్షుడిగా మంగ సతీష్ ఎన్నిక



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామ కురుమ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది.కమిటీ నూతన అధ్యక్షులుగా మంగ సతీష్ కురుమ,ఉపాధ్యక్షులుగా బండ వీరస్వామి కురుమ,కార్యదర్శిగా బెల్లపురి సిద్ధులు కురుమ,సహాయ కార్యదర్శి బండ మల్లికార్జున్ కురుమ,కోశాధికారి మేకల అశోక్ కురుమ,కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద కురుమలు,కురుమ సంఘం నాయకులు యువకులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుంది

### తక్కల్లపల్లి మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా భరోసాను ఇస్తుందని, ఇది పేదల ప్రభుత్వమని తక్కల్లపల్లి మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, పేదలకు సన్నబియ్యం,సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం గర్వించదగ విషయమని అన్నారు. గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డులు పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న కృషికి యాచారం మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వాన్ని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## కరెంట్ షాక్ తో ఆవు మృతి

### అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నా ఆవు చనిపోయింది రైతు ఆశయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి: దండేపల్లి, జులై 30. మంచిర్యాల జిల్లా లోని దండేపల్లి మండలంలో నర్సాపూర్ కు చెందిన రైతు శాతరాజు ఆశయ్య ఆవు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే చనిపోయింది. చనిపోయిన ఆవు దగ్గర ఆశయ్య కూర్చుని ఏడుస్తున్న తీరు అందరిని కలిసి వేసింది. చనిపోయిన ఆవు విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం తమని ఆదుకోవాలని ఆయన కోరారు.

## హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ నూతన సిఐగా సత్యనారాయణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మేడిపల్లి హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐగా సత్యనారాయణ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

మన సాక్షి
గొంతుక
గురువారం 31 జులై2025

## అన్ లైన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఏ కె ఫౌండేషన్ చైర్మన్, కట్టెబోయిన అనిల్ కుమార్





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరిసాగర్ మండల కేంద్రంలో ధన్ సింగ్ తండ కి చెందిన మెగవత్ ముని నాయక్ యొక్క నూతన అన్ లైన్ సర్వీస్ సెంటర్ శివపార్వతి ఆన్ లైన్ మరియు గ్రాఫిక్స్ ను ప్రారంభోత్సవం చేసిన ఏ కె ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు మరియు తిరుమలగిరి సాగర్ ఎస్ ఐ వీరశేఖర్ ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు రాణించాలని దీని ద్వారా వారికి ఉపాధి లభించడం మేకాక మరి కొంత మంది యువత కి ఉపాధి చూపించోచ్చు అని అన్నారు అదే విధంగా ఎస్ వీర శేఖర్ మాట్లాడుతూ వినియోగాదారులకు నాణ్యమైన సర్వీసెస్ అందించి మంచి వృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జటవత్ లాలు నాయక్, గౌరైలకాపారుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనువాస్ యాదవ్, యువ నాయకులు మెగావత్ నాని నాయక్, తెప్పలమడుగు మాజీ ఉప సర్పంచ్ పల్లెబోయిన నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు బిల్లు నాయక్, జవహర్ నాయక్, యోగ గురువు, మన్నెం కోటి,మేకల శివ యాదవ్,శేఖర్ గౌడ్, పులి నరేష్, బొమ్మిశెట్టి రామలింగయ్య, వల్లందాస్ సైదులు గౌడ్, పోలేపల్లి, శంకర్, రంగుడ్ల శంకర్ నాయక్ పెద్దలు మరియి యువత తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించిన జిహెచ్ఎంసి...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 30 హైదరాబాద్ కూకట్ పల్లి ఉషా ముళ్ళపూడి కి వెళ్లే దారిలో ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను జిహెచ్ఎంసి అధికారులు బుధవారం తొలగించారు. రోడ్డుకు ఆడుకొని ఉన్న చిరు వ్యాపారుల షెడ్లపై అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్డుపై ఇష్టారాజ్యంగా చిరు వ్యాపారాలు నడుపుతూ రేకులతో షెడ్డులు వేసుకొని ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని దీనివల్ల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతుందని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఈ తతంగం జరుగుతున్నందుకు చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. కాగా తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా షాపులు తొలగించడంపై షాపు యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ దుకాణాలు తీసివేస్తామని చెప్పినా సమయం ఇవ్వకుండా అన్యాయంగా కూల్చివేతలు చేపట్టారని దానివల్ల మేము చాలా నష్టపోయామని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ షాపులు తొలగిస్తున్నంత సేపు భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. స్థానిక ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీసులు చర్యలు చేపట్టారు.

## హైదరాబాద్ జంట నగరాల డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ జేఏసీ ఏర్పాటు సమావేశం

# హడ్ హాక్ కమిటీ ఏర్పాటు




మేడిపల్లి / మనసాక్షి గొంతుక హైదరాబాద్ జంట నగర్ లో ఉన్నటువంటి డ్రైవింగ్ స్కూల్ ల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్, జంట నగరాల డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాలు బాగ్ లింగంపల్లి లో నాయిని నరసింహారెడ్డి హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ హైదరాబాద్ జంట నగరాల లో ఏర్పాటు చేసినటువంటి డ్రైవింగ్ స్కూల్ లసమస్య ల పరిష్కారానికి, డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యం ఎదుర్కొంటున్న కష్టనష్టాల పరిష్కరించడానికి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడిని పరామర్శించిన

## నల్లగొండ ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సిపాలిటీఅంగడి బజార్,నిర్మల హైస్కూల్ ఎదురుగాఉద్యమకారుడు నివాసం నందు.తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ నల్లగొండ జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు,వర్ర వెంకట్ రెడ్డి కి ప్రమాదవశత్తు కాలు జారిపడి,కాలుకు గాయమై,విశ్రాంతి తీసుకుంటున్నవిషయం తెలుసుకొని వారి నివాసంలో పరామర్శించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులుయం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,పదో వార్డు బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జి బందిలి పెద్ద సైదులు, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ యూత్ అధ్యక్షులు పగడోజు సైదాచారి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్, మూడో వార్డు బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య,యువ నాయకులు మారేపాక మల్లికార్జున్ గౌడ్, నాగరాజుగౌడ్, అయితగోని సతీష్ గౌడ్,సుబ్రహ్మణ్యం, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పంచాయతీ రాజ్ లో అనిశాకు చిక్కిన అవినీతి

# తిమింగలం అనిల్ కుమార్ బిటెక్

**-లంచం అడిగితే 9154388954 కు ఫిర్యాదు చేయండి : కరీంనగర్ ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్**

**-రూ.7 వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడ్డ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్**




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 30 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో కోరుట్ల కు చెందిన వెంకటేష్ అనే కాంట్రాక్టర్ ఎల్లమ్మ టెంపుల్ రూ. 13.80 లక్షల పనులు, ఆర్డీవో ఆఫీస్ రూ. 4.50 లక్షల పనులు, కమ్యూనిటీ హాల్ కోసం రూ. 5 లక్షల పనుల క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ కోసం నాలుగేళ్లుగా తిరుగుతున్నారని కాంట్రాక్టర్ వెంకటేష్ తెలిపారు.

జగిత్యాల జిల్లాలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పనిచేస్తున్న అనిల్ కుమార్, కాంట్రాక్టర్ వెంకటేశంతో రూ.23 లక్షల బిల్లుల కోసం రూ.18,000 లంచం డిమాండ్ చేసి చివరికి రూ.10,000 కు ఒప్పందం కుదుర్చుకొని మొదటగా రూ.3000 అనిల్ తీసుకున్నారని తెలిపారు.మిగతా రూ.7000 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ విజయ్ కుమార్ తన బృందంతో కలిసి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అనిల్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారని తెలిపారు.లంచం అడిగితే 9154388954 కు ఫిర్యాదు చేయండి : కరీంనగర్ ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ ప్రజలు అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ సూచించారు.ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా ఏసీబీకి ఫోన్ చేయాలని తెలిపారు. 1064 ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ కు కాని, కరీంనగర్ ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ నంబర్ 9154388954 కు కాని సమాచారం అందిస్తే అవినీతి తిమింగలాల పని పడతామని తెలిపారు.ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తర్వాత తమ పనులు కావేమోనని పలువురు భయపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. ఎలాంటి భయం వద్దని, సదరు పని పూర్తయ్యే వరకు బాధితులకు ఏసీబీ అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.